## లా ఆఫీసర్ రామచంద్ర

# సేవలు మరువలేనివి

### ఆర్టీసీ ఆర్ఎం శశిధర్ ప్రశంస.. ఘనంగా పదవీ విరమణ

అనంతపురం, ఆగస్టు 31(ఆన్‌లైన్): ఆర్టీసీకి లా ఆఫీసర్ రామచంద్ర చేసిన సేవలు మరువలేనివని రీజనల్ మేనేజర్ శశిధర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్ఎం కార్యాలయంలో లా ఆఫీసర్ రామచంద్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ గోవిందబాబు పదవీవిరమణ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ముందుగా వారిద్దరికీ పూల మాలలువేసి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఆర్ఎం మాట్లాడుతూ... సంస్థకు లాభం చేకూర్చే విధంగా కోర్టు కేసులను డీల్ చేసిన ఘనత రామచంద్రకు దక్కిందన్నారు. నిజాయితీ, నిబద్ధతతో పని చేసి అందరి మన్ననలు అందుకున్నారని కొనియాడారు. ఇంటర్ స్టేట్ పర్మిషన్లు తీసుకురావడంలో డిప్యూటీ సూపరింటెండెంట్ గోవిందబాబు చేసిన కృషి అనితరసాధ్యమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ సుమంత్ ఆధోని, డీఎంలు షావలి, మోహన్‌కుమార్, హరి, ప్రభాకర్, సత్యయ్యతోపాటు బాలచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

**ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం..**
ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్‌లో లా ఆఫీసర్ రామచంద్రను ఘనంగా సన్మానించారు. ఆయనకు పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు. సంస్థకు రామచంద్ర చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి అశోక్ పిపేప్పె, పలువురు డీఎంలు,ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



రామచంద్రను సన్మానిస్తున్న దృశ్యం










వైఎస్ హయాంలో జిల్లాలో జరిగిన రాజకీయ హత్యలకు సంబంధించి బాధితులు హైదరాబాద్‌లో టీడీపీ అధినేత చంద్రబాబును మంగళవారం కలిశారు. ఆయన ఎదుట తమగోడు వెళ్లబోసుకుని అనంతరం మీడియాతో మాట్లాడారు.

1. బీబీ (ధర్మవరం)
2. మౌనిక (బీకేఎస్)
3. లక్ష్మిదేవమ్మ (ధర్మవరం)






## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పుట్టపర్తి, ఆగస్టు 31(ఆన్‌లైన్): పశ్చిమబెంగాల్ భక్త బృందం చేపట్టిన సంగీతనాటక నృత్య రూపకం భక్తులను ఎంతో ఆకట్టుకుంది. మంగళవారం రాత్రి సాయికుల్వంత్‌లో భక్తబృందం నృత్యరూపకం ప్రదర్శించింది. అనంతరం రామకృష్ణ పరమహంస, స్వామివివేకానంద జీవితచరిత్రపై నాటిక యువత ప్రదర్శించింది. సత్యసాయి వారికి నూతనవస్త్రాలు అందించి దీవించారు.



భక్తులను దీవిస్తున్న బాబా


